ANDHRA BHOOMI Regd. No. H/SD-6
SECUNDERABAD, ANDHRA PRADESH

Gram: "BHOOMI"
Phone: Editorial—72127,
Offices Three Lines—72126

Largest Circulated Telugu Daily Published from the Capital

ఆంధ్రభూమి

ఎడిటర్ : గోరాశాస్త్రి

ఉదయం •

113395

ఆంధ్ర భూమి చందా రేట్లు

	స్థానిక ఏజంటు ద్వారా	పోస్టు ద్వారా	ఏమాసం ద్వారా
ఒక నెలకు	7.50	8.10	8.70
మూడు నెలలకు	22.50	24.30	26.10
అర్ధ సంవత్సరానికి	45.00	48.60	52.20
సంవత్సరానికి	90.00	97.20	104.40

వివరాలకు:- సర్క్యులేషన్ మేనేజర్ "ఆంధ్రభూమి" 86, సరోజినీదేవి రోడ్, సికిందరాబాద్-3 (ఆం. ప.

ఆంధ్రభూమి ప్రకటన రేట్లు
1974 జనవరి 1 నుంచి

క్యాబినెట్	249 సెం. మీ. వరకు సెం. మీ. 12	4.40
కంట్రాక్టు	250 సెం. మీ. 12 నెలలకు	3.80
కంపెనీ టెండర్లు, కోర్టు నోటీసులు		5.50
కంపెనీ అధ్యక్షోపన్యాసాలు సెం. మీ.		4.40
ప్యానల్స్, క్యాబినెట్		33.00
కంట్రాక్టు 120 ప్యానల్స్ 12 నెలలకు		27.50

(సర్కార్లకు 20% అవనం)
వివరాలకు: అడ్వర్టైజ్‌మెంట్ మేనేజర్

సంపుటి : 15 సంచిక 188 • సికిందరాబాద్ 10—4—1975 గురువారం • 6 పేజీలు : 25 పైసలు

భూకమతాల చట్టం చెల్లదనే రిట్ సుప్రీంకోర్టులో కొట్టివేత

న్యూఢిల్లీ, ఏప్రిల్ 9 (పిటిఐ)
ఆంధ్రప్రదేశ్ భూకమతాల గరిష్ఠ పరిమితి విధింపు చట్టం రాజ్యాంగ రీత్యా చెల్లనేరదంటూ దాఖలైన రెండు రిట్ పిటిషన్లను సుప్రీంకోర్టు నేడు తోసిపుచ్చింది.

చట్టం కింద గరిష్ఠ పరిమితికి మించి భూములు కలవాళ్ళు తమ కమతాల గురించిన డిక్లరేషన్లు దాఖలు చేయడానికి ఏప్రిల్ 11 ఆఖరు తేదీ.

రాజ్యాంగం 9వ షెడ్యూలులోని వ్యవసాయ సంస్కరణలు కింద కు ఈ చట్టం వస్తుందని రాజ్యాంగం 31-బి సూత్రం కింద కోర్టు విచారణ పెగల ఆంధ్రప్రభుత్వ ఇదివట్టాలను 31వ సూత్రం కింద సవాల్ చేయడానికి పిటిషనర్లు సుప్రీంకోర్టు డివిజన్ బెంచి పేర్కొని రిట్ పిటిషన్లను విచారణకు స్వీకరించడానికి నిరాకరించింది.

డివిజన్ బెంచిలో ప్రధానన్యాయమూర్తి శ్రీ ఎ.ఎన్. రే, న్యాయమూర్తి శ్రీ వై. వి. చంద్రచూడ్ న్యాయమూర్తి శ్రీ ముర్తుజా అలీ ఉన్నారు.

శ్రీ వంటిపల్లి కృష్ణారావు మరో పిటిషనరు కోరికపై సుప్రీంకోర్టు పిటిషన్లను ఉపసంహరించుకున్నారు.

రాష్ట్ర ప్రభుత్వం పక్షాన అడ్వొకేట్ జనరల్ శ్రీ పి. పరమేశ్వరరావు వాదిస్తూ రాజ్యాంగంలోని రక్షణగల చట్టాలను న్యాయస్థానాలలో సవాల్ చేయడానికి వీల్లేదన్నారు.

ఆంధ్రప్రదేశ్ హైకోర్టు కిదివరకే 78 రిట్ పిటిషన్లను పరిశీలించి తిరునువాయిదా వేసింది.

భారతీయ ఇంజనీర్లు రూపొందించినప్రప్రథమ రోదసినౌక

లోక్‌సభలో ప్రధాని ప్రకటన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 9 (పి.టి.ఐ)
భారతదేశం ప్రప్రథమంగా తయారు చేసిన రోదసినౌకనుఅంతరిక్షంలో ప్రయోగించడానికై రష్యాకు పంపినట్లు ప్రధాని శ్రీమతిఇందిరాగాంధీ నేడు లోక్‌సభలో చెప్పారు.

రోదసినౌక అంతరిక్ష ప్రయోగ కార్యక్రమాన్ని రష్యన్ ఇంజనీర్లు నిర్వహిస్తారని మన ఇంజనీర్లుకూడా ఆ కార్యక్రమంలో పాల్గొంటారని ఆమె ఒకరడిగిన ప్రశ్నకు లిఖితపూర్వకంగా జవాబిస్తూ చెప్పారు.

దేశీయ సాధనా సంపత్తితో భారతీయ ఇంజనీర్లే ఆ రోదసీ నౌకను తయారు చేశారని ఆమె చెప్పారు.

12 నుండిమధులిమాయె తెలంగాణా పర్యటన

హైదరాబాద్, ఏప్రిల్ 9
హోమశాఖ మంత్రి పార్లమెంటు సభ్యుడు మధులిమాయె 11వ తేదీన ఢిల్లీ నుండి వగరానికవస్తున్నారు. 12 నుండి 14వ తేదీవరకు ఆయన తెలంగాణా ప్రాంతంలో పర్యటిస్తారు. 12న కరీంనగర్ 13న మహబూబ్‌నగర్ సందర్శించి 14న హైదరాబాదుకు తిరిగివస్తారు. ఆయన వెంట ఈ పర్యటనలో శీతల్‌సింగ్‌లమ్మరీ ఉంటారు.

మొరార్జీకి మద్దతుగా 11న దేశవ్యాప్తంగా నిరాహార దీక్షలు

జయప్రకాశ్ పిలుపు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 9 (పి.టి.ఐ)
ఢిల్లీలో శ్రీ మొరార్జీదేశాయి నిరవధిక నిరాహారదీక్ష కొనసాగిస్తున్న సందర్భంగా [illegible] ఈనెల 11న దేశవ్యాప్తంగా నిరాహారదీక్షలు నిర్వహించాలని శ్రీ జయప్రకాశ్ నారాయణ్ పిలుపు ఇచ్చారు.

ఈనెల 18న ఈ సందర్భంగా దేశ మంతటా బహిరంగసభలు నిర్వహించాలని కూడా ఆయన సూచించారు.

శ్రీ జయప్రకాశ్‌నారాయణ్ ఈనెల 11న ఢిల్లీకివస్తారు. 13న రామలీలా మైదానంలో బహిరంగసభలో ప్రసంగిస్తారు.

అహమ్మదాబాద్‌లో రెండు బస్సుల దగ్ధం

అహమ్మదాబాద్, ఏప్రిల్ 9 (పి.టి.ఐ.)
నేడు అర్ధరాత్రి రిలీ పీటిలో గుంపులు రెండు మునిసిపల్ బస్సులను దగ్ధంచేశారు.

జనసంఘ్ ఆధ్వర్యంలో జరిగిన బహిరంగసభ అనంతరం ఈసంఘటన జరిగినది.

పోలీసులు వచ్చి గుంపులను చెదరగొట్టారు.

నిషేధాజ్ఞలు అమలు

అహమ్మదాబాద్, ఏప్రిల్ 9 (పి.టి.ఐ)
గుజరాత్‌లో జయ ప్రకాశ్ ఉద్యమం వంటి ఉద్యమం ప్రారంభించాలని లోక్ సంఘర్ష సమితి సిద్ధమైనదని దృష్ట్యా రేపు అహమ్మదాబాద్ నగరంలో ఊరేగింపులు బహిరంగసభలను నిషేధిస్తూ నగర పోలీస్ కమిషనర్ ఉత్తర్వు చేశారు.

కొల్హాపూర్ ఆయుధాల షాపు యజమాని హత్య

కొల్హాపూర్, ఏప్రిల్ 9 (పి.టి.ఐ.)
నగరంలో జనసమ్మర్దంకల పాంతంలో నేడు పట్టపగలు ఒక ఆయుధాల షాపు యజమానిని షాపులోనే కాల్చివేసారు. ఆర్. ఎ ఇంగులాలే అనే ఆయుధమాని వయసు 40 సంవత్సరాలు.

కెర్లెగామానికి చెందిన నారాయణ్ మానే అనే మనిషి ఆసుపత్రిలో అరెస్టుచేసారు.

కారులో వచ్చి దుకాణ యజమానిని కాల్చి అనుబుడు మళ్ళీ కారులో పారిపోయాడని పోలీసులు ఆరోపించారు.

హత్య జరిగిన వెంటనే మొత్తం పోలీస్ యంత్రాంగాన్ని సిద్ధంచేసి, నిందితుని పట్టుకోవడానికి యత్నించారు. చివరకు నగరానికి మూడుమైళ్ళ దూరంలో ఒక గ్రామం వద్ద మట్టుని అరెస్టు చేసారు.

కర్ణాటక కౌన్సిల్ నుండి ప్రతిపక్షాల వాకౌట్

బెంగుళూరు ఏప్రిల్ 9 (పి.టి ఐ)
శ్రీ మొరార్జీదేశాయ్‌ని నిరాహారదీక్ష విరమించవలసినదిగా సభ విజ్ఞప్తి చేయాలని కాంగ్రెస్ సభ్యుడుచేసిన సూచనకు ప్రభుత్వం అంగీకరించకపోవడం పట్ల నిరసనగా కర్ణాటక విధాన పరిషత్తు నుండి ప్రతిపక్ష సభ్యులందరూ నేడు వాకౌట్ చేసారు

గుజరాత్ ఎన్నికలపై రాజీకి యత్నాలు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 9 (పి.టి.ఐ)
శ్రీ మొరార్జీదేశాయి తమ నిరవధిక నిరాహారదీక్ష మూడవ రోజున చాలా బలహీనముగా కన్పిస్తున్నారు. గత 24 గంటలలో ఆయన అయిదు పౌన్లు బరువు కోల్పోయారు.

సాయంకాలం ప్రార్థనానంతరం చాలా బలహీనంగా మాట్లాడుతూ షేక్ అబ్దుల్లా షఫీమ్ అహ్మద్ షమీమ్‌ద్వారా పంపిన సందేశంగురించి ప్రస్తావిస్తూ నిరాహారదీక్ష ప్రారంభించడం తప్ప తనకిక మార్గం లేకుండా పోయిందని శ్రీ మొరార్జీదేశాయి అన్నారు.

గుజరాత్ అసెంబ్లీకి సత్వరమే ఎన్నికలు జరుపవలసి, దేశంలో అత్యవసర పరిస్థితిని తొలగించాలని శ్రీ మొరార్జీఅన్నారు.

షేక్‌అబ్దుల్లాతో తనకు అభిప్రాయభేదాలున్నప్పటికీ తమ సంబంధం లెప్పుడూ స్నేహపూర్వకంగా ఉంటున్నాయని ఆయన అన్నారు. శ్రీ అబ్దుల్లా తన నిరాహార దీక్ష ఉద్దేశాన్ని గమనించనట్టులేదనికూడా ఆయన అన్నారు. తాను ఇప్పుడు ఉత్తరాలు వ్రాసే పరిస్థితిలో లేనందువల్లనే షేక్ అబ్దుల్లాకు సందేశం పంపించానని శ్రీ దేశాయి అన్నారు.

మీరు కోరినట్లుగా మేనెలలో గుజరాత్‌లో ఎన్నికలు జరిపించగలమని ఎన్నికల కమిషనువంటి స్వతంత్రసంస్థ ఈ హామీఇస్తే దీక్షను విరమిస్తారా అని ఒక విలేకరి శ్రీ మొరార్జీని ప్రశ్నించారు.

అందుకు శ్రీ మొరారీ ఎన్నికలకమిషన్ ఎన్నికలు జరుపటానికి సంసిద్ధత తెలుపుతూ ఇదివరకే ప్రకటనచేసింది కాబట్టి ఎన్నికల కమిషన్ హామీని అంగీకరించలేనని అన్నారు. రిటర్నింగ్ ఆఫీసర్లను కూడా నియమించారు. మళ్ళీఇప్పుడు మేనెలలో ఎన్నికలు జరుపడానికి పిల్లలని అంటే అది సబబుగా ఉండదని-ఆయన అన్నారు.

సమర్థకులూఅభిమానులూ రిలేనిరాహారదీక్షలు జరుపరం గురించి ఒక విలేకరి ప్రస్తావించగా అని సంతోషంగా జరుపవలసినపేకాని దురభిప్రాయం మాత్రం ఉండరాదని ఆయన అన్నారు.

రేపు రాజధానిలో చాలామంది నిరాహారదీక్షలు ప్రారంభించగలరని జనతా పార్టీనా సమావేశం తర్వాత పత్రికాధిపతులు అన్నారు.

ఇటీవల కేంద్ర మంత్రివర్గం నుండి రాజీనామా చేసిన శ్రీ మోహన్ ధారియా రాజ్యసభలో కాంగ్రెస్‌సభ్యుడు శ్రీ కృష్ణకాంత్ శ్రీ మొరార్జీని దూసివేశారు.

నేడు లోక్‌సభలో పరిశీలన

గుజరాత్‌లో సత్వర ఎన్నికలకై శ్రీ మొరార్జీ పాల్గొంటించిన నిరాహార దీక్ష గురించి లోక్‌సభ రేపు పరిశీలిస్తుంది.

పత్రికాపక్షం సభ్యులు స్పీకరుతో కొంతసేపు చర్చించిన తర్వాత సావధాన తీర్మానముద్వారా ఈవిషయాన్ని లేవదీయడానికి రాజీ కుదిరింది. అంతకు ముందు స్పీకరు వాయిదా తీర్మానాన్ని తోసిపుచ్చారు. శ్రీ దేశాయి తమ నాయకులలో ఒకరని ఆయన దీర్ఘకాలం ఆరోగ్యంగా ఉండాలని స్పీకరు అన్నారు.

ఇది చాలా ముఖ్యమైన విషయం కాబట్టి సభలోచర్చఅరుగవలసిందేనని సి.పి.ఐ.తో సహా అన్ని పక్షాలూ కోరాయి.

శ్రీ మొరార్జీకి అబ్దుల్ విజ్ఞప్తిని అందజేసి తాను ఇప్పుడే వచ్చానని శ్రీ షమీమ్ అహమద్ షమీమ్ అన్నారు.

శ్రీ మొరార్జీ నిరాహారదీక్షను ముగింపజేయడానికి రాజీ సూత్రాన్ని కనుగొనడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. వర్షాకాలం ఎర్రాత అనడం కంటే ప్రభుత్వం కచ్చితంగా తేదీలు ప్రకటించడమందిదని అలా అయితే మొరార్జీని ఒప్పించవచ్చునని కొందరు పార్లమెంటు సభ్యులు అంటున్నారు

సిక్కిమ్ రాజు అధీనంలోని రక్షణ దళం నిరాయుధీకరణ

ముఖ్యమంత్రి దోర్జీ విజ్ఞాపనపై కేంద్రం చర్య

న్యూఢిల్లీ, ఏప్రిల్ 9 (పిటిఐ)
సిక్కిమ్‌రాజుఅధికారంలోఉన్నటువంటి రక్షణదళాలకి చెందిన 400 మందిని నిరాయుధులను చేసిఆయుధాలను స్వాధీనపరచుకున్నారు

సిక్కిమ్ ప్రజా ప్రభుత్వ అభ్యర్థనలను పురస్కరించుకొని కేంద్ర ప్రభుత్వం తీసుకోబోతున్న చర్యలలో ఇది మొదటిది.

చోగ్యాలను తక్షణం పదవీభ్రష్టుని చేయవలసిందని సిక్కిమ్‌కు భారత యూనియన్‌తో సన్నిహిత సమైకత నేర్పరచాలని ప్రజా ప్రతినిధులు కోరారు.

సిక్కిమ్‌రాజు అధిపత్యంలోగల రక్షణ దళాల్ని నిరాయుధులను చేయడం క్రమపద్ధతిలో జరుగుతున్నదని. వాళ్ళు పరిమాణంలో రక్షణ లేదని వారికి తెలుపుతున్నాయి.

సాయుధబలాల్ని నిరాయుధం చేయవలసిందిగా ముఖ్యమంత్రి రాజకీయ వ్యవహారాల అధికారద్వారా పంపిన విజ్ఞాపన వలె ఉంగా కేంద్ర ప్రభుత్వం ఈచర్య గైకొన్నది.

కేంద్ర నాయకులతో జగన్నాథమిశ్రా చర్చలు

న్యూఢిల్లీ, మార్చి 9 (పి.టి ఐ)
బీహార్ ముఖ్యమంత్రి కాంగ్రెస్ నేత డాక్టర్ జగన్నాథ్‌మిశ్రా, తన మంత్రివర్గ నిర్మాణంపై కేంద్ర నాయకులతో నేడు కూడా చర్చలు జరిపారు.

కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ బారువా శ్రీ జగజీవన్‌రామ్ శ్రీ ఉమాశంకర్‌దీక్షిత్, శ్రీ కె.సి. పంత్‌తో ఆయన నేడు చర్చలు జరిపారు. రేపు పాట్నా తిరిగివెళ్లేముందుగా ప్రధానిని కలుసుకుంటారు.

మొరార్జీదేశాయ్‌కి ఏమైనా జరిగితే తీవ్రపరిణామాలు

ఆచార్యకృపలానీ హెచ్చరిక

అహ్మదాబాద్, ఏప్రిల్ 9 (పి.టి.ఐ)
ప్రముఖ ప్రతిపక్షకాంగ్రెస్ నాయకుడు మొరార్జీదేశాయ్ నిరాహారదీక్షవల్ల నెలకొన్న పరిస్థితిని తక్కువగా అంచనావేయడమిస్తే తీవ్రమైన పరిణామాలు ఎదుర్కోవలసివస్తుందని కేంద్ర ప్రభుత్వాన్ని ఆచార్యకృపలానీ నేడు హెచ్చరించారు.

శ్రీ మొరార్జీదేశాయ్‌కి ఏమైనా జరిగితే అతరువాత గుజరాత్ పిన్నికలు జరిపితే ఇప్పటికంటే అప్పుడే ఎక్కువగా కాంగ్రెస్ నష్టపోవలసి వస్తుందని ఆయన అన్నారు.

గుజరాత్‌లో ఎన్నికలు జరపాలనే దానికి వ్యతిరేకంగా ప్రచారం జరిపినంత మాత్రాన శ్రీ మొరార్జీదేశాయ్ లొంగి పోతారనుకొనడం "పరమదారుణ"మని ఆయన అన్నారు.

గుజరాత్‌లో కరవు పరిస్థితిని వర్షిస్తు ఆ రాష్ట్రప్రభుత్వంఇప్పుడు ప్రకటనలు జారీచేయడం ఆశ్చర్యకరమని ఆయన అన్నారు.

కొంతమంది అధికారులు రెండురోజుల పాటు ఎన్నికలకోసం పనిచేసే సహాయక చర్యలకు ఏమీలోపం జరగదనీ, సహాయక కార్యక్రమాల బాధ్యతను అప్పగించడం ద్వారా కొంతమంది నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించి, అధికారులను ఎన్నికల పనికోసం నియోగించవచ్చని ఆయన అన్నారు.

రాజ్యాంగ సవరణకు లోక్‌సభలో బిల్లు

న్యూఢిల్లీ, ఏప్రిల్ (పి.టి.ఐ)
కేంద్రపాలిత ప్రాంతమైన అరుణాచల్ ప్రదేశ్‌లో అన్ని హంగులతో ఈ రోజున విధానసభను మంత్రివర్గాన్ని ఏర్పాటుచేయడానికి వీలుగా హోమ్‌మంత్రి బహ్మానంద రెడ్డి రాజ్యాంగసవరణబిల్లును నేడు లోక్‌సభలో ప్రతిపాదించారు.

వ్యయక్రమనచర్యలవల్ల తంతి తపాలాశాఖలో మూడున్నర కోట ఆదా

న్యూఢిల్లీ, ఏప్రిల్ 9 (పి.టి.ఐ)
1974-75 లో గత సంవత్సరం వ్యయక్రమనచర్యల వల్ల తంతి తపాలా శాఖకు మూడున్నర కోట్ల రూపాయలమేర ఆదా అయినదని కమ్యూనికేషన్ శాఖ మంత్రి డాక్టర్ శంకర్‌దయాళ్‌శర్మ నేడు లోక్‌సభలో చెప్పారు.

పోస్టల్ మనీ ఆర్డర్ సర్వీసు తగ్గింపు వల్ల ఆ మొత్తంలో 85 లక్షం రూపాయలు ఆదా అయినదని ఆయన చెప్పారు.

అగ్ని ప్రమాదంలో నలుగురుపిలల మృతి

ధారా ఏప్రిల్ 9 (పి.టి ఐ)
ఇక్కడికి సమీపంలో ఉన్న ఒక గ్రామంలో సంభవించిన అగ్నిప్రమాదంలో 82 గృహాలు దగ్ధం కాగా నలుగురు పిలలు ఆ మంటలలో పొట్టు కాలి అప్పటికప్పుడే మరణించారు. మరో ముగ్గురికి కూడా పొట్ట కాలింది. వారిని ఆస్పత్రిలో చేర్చారు.

సూయజ్‌లో నౌకాయానానికి మే 15 కల్లా ఏర్పాటు పూర్తి

కైరో, ఏప్రిల్ 9 (ఎ.ఎ.పి.)
సూయజ్ కాలువలో నౌకాయాన సౌకర్యాల పునరుద్ధరణ ఏర్పాట్లు మేనెల 15వ తేదీకల్లా పూర్తి అవుతాయని సూయజ్ వ్యవహారాల సంస్థ అధ్యక్షుడు మహమ్మద్ అహ్మద్ నేడు విలేకరులకు చెప్పారు.

సూయజ్ కాలువలో నౌకాయాన సౌకర్యాల పునరుద్ధరణకు జూన్ 15వ తేదీన అధికారికంగా ప్రారంభోత్సవం జరపాలని నిర్ణయించారు.

ప్రతి ఉత్పత్తిదారుల సమస్యలపై ఆందోళనకు సంకల్పం

గుంటూరు, ఏప్రిల్ 9 (పి.స)
పత్తి ఉత్పత్తిదారుల సమస్యలను రేపటిలోగా పరిశీలించడానికి ప్రభుత్వం పూనుకోకపోతే సత్యాగ్రహం, పన్నుల చెల్లింపు నిరాకరణ ఉద్యమం చేపట్టవలసి వస్తుందని పత్తి ఉత్పత్తిదారుల సంఘం హెచ్చరించింది.

పత్తికి గిట్టుబాటుధరనిర్ణయించే వరకూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను వారు కోరుతూ వాణిజ్యపు పన్నులు పత్తిపై విధించడంపట్ల ఆందోళన వ్యక్తంచేశారు.

ఉత్పత్తిదారులవద్ద నిల్వగల పత్తిని కాటన్ కార్పొరేషన్ నేరుగా కొనుగోలు చేయవలసిందిగా వారు కోరారు.

తెలుగు మహాసభల ప్రతినిధులకు వసతి సౌకర్యాలు

ఏర్పాట్లు పూర్తిచేసినట్టు మంత్రి చొక్కారావు ప్రకటన

(ఆంధ్రభూమి వార్తలు)
హైదరాబాద్, ఏప్రిల్ 9
ప్రపంచ తెలుగు మహాసభలకు వచ్చే ప్రతినిధులందరిని ఆహ్వానించి వారికి రవాణా, నివాస వసతి సదుపాయాలను కల్పించడానికి ఇతరరాష్ట్రాలు, విదేశాలనుంచి వచ్చే ప్రతినిధులకు నివాస భోజనవసతి సదుపాయాలనుకూడా కల్పించడానికి తగు ఏర్పాట్లు పూర్తి అయినవి.

రాష్ట్ర వ్యవసాయ మంత్రి ప్రపంచ తెలుగు మహాసభల ప్రతినిధుల ఆహ్వాన కమిటి చైర్మెన్ శ్రీ జె. చొక్కారావు నేడు పత్రికా విలేకరులకు ఈసమాచారాన్ని తెలిపారు. 11వ తేదీనుండి జేగంపేట విమానాశ్రయం, సికిందరాబాద్, నాంపల్లి, కాచిగూడా రైల్వే స్టేషన్లు, గోలిగూడా బస్ స్టేషన్ ఈమహాసభకు సంబంధించిన అన్ని ఏర్పాట్ల గురించి బాగా తెలిసిన వ్యక్తులు, కోవర్టు, స్కౌట్లతో సమాచార కేంద్రాలను ఏర్పాటు చేసారు. ఆర్.టి.సి. అధికారులు ఈ మహాసభలకు వచ్చిన ప్రతినిధులను ఆహ్వానించి వారికి వసతిని కల్పించిన స్థలాలకు పంపుతారు. ప్రతినిధులంతా వారిని సులభంగా గుర్తించడానికి పాంతీయకమిటీలనుండి పరిచయలేఖలను తెచ్చుకోవాలని కోరబడినారు

ఆహ్వానకమిటి చైర్మెన్ శ్రీమతి లోకా మిత్రి మహిళాకమిటి సభ్యులతో విదేశాలనుండి వచ్చిన ప్రతినిధులకు వలసిన సౌకర్యాలను చూసారు.

బయటి రాష్ట్రాలనుండి వచ్చిన ప్రతినిధులకు వివిధ హోటళ్లు, వనితా మహా విద్యాలయ హాస్టల్, నాంపల్లి మునిసిపల్ విశ్రాంతి గృహం తదితర స్థలాలలో ఉంచుతారు. నగరంలోని హోటళ్లో 25 శాతం మేరకు

(మిగతా 2వ పేజీలో)

నెహ్రూ యూనివర్సిటీ మూసివేతపై జోక్యానికి మంత్రి నిరాకరణ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 9 (పిటిఐ)
మూడు రోజులక్రితం మూసివేయబడిన జవహర్‌లాల్ నెహ్రూ విశ్వవిద్యాలయం వ్యవహారాలో జోక్యం చేసుకొని తిరిగి తెరిపించవలసిందిగా సభ్యుల సూచనను కేంద్ర విద్యామంత్రి శ్రీ నూరుల్‌హసన్ నేడు లోక్‌సభలో నిరాకరించారు.

విద్యార్థులు జోక్యం చేసుకోకుండా దానిలోని విద్యాపీఠాలే సమస్యను పరిష్కరించుకోవడం యూనివర్సిటికి శ్రేయస్కరమని ఆయన అన్నారు

పాశ్చాత్య పద్ధతిన కొనండి !

పాశ్చాత్య దేశము నుండి మార్కెట్‌లో దిగుమతిన పరిశోధన క్రింద 5% బోనస్ కూపను పొందండి

5% BONUS COUPON
TEXTILE DISCOUNT HALL
1st FLOOR-OPP-CLOCK TOWER-SULTAN BAZAR-HYD

25% తగ్గింపు + 5% బోనస్ డిస్కౌంట్

టెక్స్‌టైల్ డిస్కౌంట్ హాల్

మొదటి అంతస్తు, క్లాక్‌టవర్ ఎదుట, సుల్తాన్ బజార్, హైదరాబాద్.

	మార్కెట్ రేటు	తగ్గింపు రేటు
ఫూలీ 755 ప్లెయిన్ చీరలు	88—00	61—00
పింటెడ్ కింప్ఫ్ ఫూలీ 644 చీరలు	120—00	75—00
పింటెడ్ సూపర్ కాటన్ చీరలు	20—00	13—00
పింటెడ్ ఆర్గండీయా చీరలు	130—00	99—00
పింటెడ్ చిన్నా లోలి చీరలు	60—00	40—00
తోర తోర నైలెక్స్ చీరలు	85—00	61—00
పింటెడ్ టరిబాయిల్ చీరలు	48—00	28—00
2×2 ఫ్లవుజ్ పీసులు సూపర్ డీలక్స్	12—50	7—40
కాటన్ పింటెడ్ డ్రెస్ మెటీరియల్	11—00	8—50
80/20 సూపర్ వర్టింగ్	80—75 పిలకి	10—00 మీటర్
ఫూలీ బాస్కి పింటెడ్ వర్టింగ్	26—00	18—00
ఒ సి ఎమ్ టెరిఫుల్ సూటింగ్	105—00	64—00
శ్రీరామ్ పాన్సీ 67/88 సూటింగ్స్	90—00	58—00
వాష్ఎలర్ టెరికాట్ ప్యాంట్ పీసులు	45—00	20—00
కమల్ పాలిస్టర్ ప్యాంట్ పీసులు	50—00	33—00
[illegible] ప్యాంట్ పీసులు	90—00	75—00

మలేరియా నిర్మూలన పథకాలకు సహాయం

నగరంలో సర్‌రోనాల్డ్‌రాస్ ఇన్‌స్టిట్యూట్‌కు ప్రారంభోత్సవంచేస్తూ గుణరత్నే ప్రకటన

హైదరాబాద్, ఏప్రిల్ 9 [పి.టి.ఐ.]
భారత, బంగ్లాదేశ్, శ్రీలంక దేశాలలో మలేరియా వ్యాధి నిరోధక, నిర్మూలన కార్యక్రమాలను చేపట్టేందుకై నిధులు లభించగలవని ఐక్యరాజ్యసమితి అధ్యక్షుడు కలి సహాయక సంస్థ ఇటీవలతమకు తెలిపినట్టు ప్రపంచ ఆరోగ్య సంస్థ ఆగ్నేయాసియా విభాగ ప్రాంతీయ డైరెక్టర్ గుణరత్నే నేడు ఇక్కడ చెప్పారు.

భారత ప్రభుత్వం ఒక పథకాన్ని రూపొందించినదనీ, భారత దేశానికి 70 లక్షం డాలర్లమేర సహాయం అందజేయడానికి ఆ అత్యవసర సహాయక సంస్థ అంగీకారం చేసిందనీ ఆయన చెప్పారు.

సమితి సంస్థనుండి ఇంకా అధికంగా నిధులు లభించగలవని ఆశిస్తున్నట్టు సర్ రోనాల్డ్‌రాస్ ఇన్‌స్టిట్యూట్‌కు ప్రారంభోత్సవంచేస్తూ ఆయన చెప్పారు.

జేగంపేట విమానాశ్రయం వద్ద కంటైనర్లలో రోనాల్డ్‌రాస్ ఉండేవారు. మలేరియాకు దోమకాటు కారణమని ఆ ఇండియాలో ఉన్నప్పుడే ఆయన కనిపెట్టారు. సరిగా 1897 ఆగస్టు 20వ తేదీన మలేరియా వ్యాప్తికారణాన్ని ఆయనకనిపెట్టారు అకరణీయంగా కనిపించే అదే భవనంలో ఇప్పుడు ఆ ఇన్‌స్టిట్యూట్‌ను ఏర్పాటు చేసారు

మలేరియాకు కారణ మేమిటో 1897 లోనే సర్‌రోనాల్డు కనిపెట్టినప్పటికీ, ఆ వ్యాధి నిర్మూలనకు ఇంకా ఎంతో కృషి చేయవలసి ఉన్నదని ఆయన చెప్పారు వాస్తవానికి, ఇటీవలి సంవత్సరాలలో పరిస్థితి మరింత విషమించింది. సత్వరమే చర్యలు గైకొనవలసిన అవసరం ఏర్పడింది భారత దేశంలో 1971లో లక్ష మందికి మలేరియా సోకింది. 1972లో ఆ సంఖ్య ఒకటిన్నర లక్షలకు పెరిగింది. చివరకు 1976 ఆఖరుకల్లా అది 80 లక్షలకు చేరవచ్చునని ఆయన అన్నారు.

మలేరియా నిర్మూలనకు కొత్తమార్గాన్ని రూపొందించుకోవాలి. ముందు మలేరియా వ్యాపిని నిరోధించడానికి యత్నించి, ఆ తరువాత పూర్తిగా నిర్మూలనకు పూనుకోవలసి ఉంటుందని ఆయన చెప్పారు. దోమలు తట్టుకోజాలనటువంటి మందును కనిపెట్టాలి. మళ్ళీ దాని ధర తక్కువ ఉండాలి. దీనికి సంబంధించిన పరిశోధనా నిపుణులందరికీ ఇది ఒక పెద్ద సవాలు అని ఆయన అన్నారు.

భారతదేశంలోనే ఈ పథకానికి సాలీనా 65 కోట్ల రూపాయలు అవుతాయి భారత ప్రభుత్వం కోరితే సర్‌రోనాల్డ్‌రాస్ ఇన్‌స్టిట్యూట్‌కు ప్రపంచ ఆరోగ్య సంస్థనుండి సర్వవిధ సహాయం లభిస్తుందని ఆయన చెప్పారు రోనాల్డూరాస్ పూర్తి చేయకుండా వదలిపెట్టిన పనిని పూర్తిచేసే కార్యక్రమాన్ని చేపట్టడమే ఆయన స్మృతి శాశ్వతంగా నిలబోవడానికి ఉత్తమమైన మార్గమని డాక్టర్ గుణరత్నే అన్నారు.

జాతీయ సమన్వయ ఉద్యమ సన్నాహాలకై ఫెర్నాండెజ్ పిలుపు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 9 (పి.టి ఐ)
గతవారం జరిగిన పార్లమెంటుకు సమర్పించిన కోర్కెల పత్రంలో పేర్కొన్న అంశాలపై ప్రభుత్వంపై ఒత్తిడి చేయడానికై జాతీయ సమన్వయ ఉద్యమం ప్రారంభానికి వెంటనే తగు చర్యలు తీసుకోవాలని సోషలిస్టు పార్టీ అధ్యక్షుడు శ్రీ జార్జిఫెర్నాండెజ్ నేడు తమపార్టీ శాఖలకు పిలుపు ఇచ్చారు.

పక్షాపోరాట జాతీయ సమన్వయ సమితి ఆధ్వర్యంలోకూడా ఇటి ఉద్యమం ప్రారంభం కావాలని కోరామనీ, సోషలిస్టు పార్టీ శాఖలు మాత్రం వెంటనే ప్రజలను ఈ ఉద్యమానికి సిద్ధంచేయడం అవసరమనీ, శ్రీ జార్జి ఫెర్నాండెజ్ అన్నారు.

చర్చలద్వారా పరిష్కార సాధనకై ప్రధాని, మొరార్జీలకు అబ్దుల్లా విజ్ఞప్తి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 9 (పి.టి.ఐ)
గుజరాత్‌లో విధాన సభ ఎన్నికలు వెంటనే జరపాలనికోరుతూ నిరవధిక నిరాహారదీక్ష జరుపుతున్న శ్రీ మొరార్జీదేశాయ్‌తో అంగీకారం కుదుర్చుకోవడానికి యత్నించవలసిందని సూచిస్తూ ప్రధాని ఇందిరాగాంధీ కాశ్మీర్ ముఖ్యమంత్రి షేక్ అబ్దుల్లాలేఖ వ్రాశారు.

నిరాహారదీక్ష విరమించవలసిందనీ, "ఈ దీక్షవల్ల కలిగే పరిణామాలను సమీక్షించవలసిందనీ" శ్రీ మొరార్జీదేశాయ్ వ్రాసినలేఖలో షేక్ అబ్దుల్ విజ్ఞప్తిచేశారు

"లోక్‌సభ మిండిపెండెంట్ సభ్యుడు శ్రీ షమీమ్ అహమద్ షమీమ్ నేడు లేఖల ప్రతులను పత్రికలకు జారీచేశారు.

ఈ పార్లమెంటు సభ్యుని ద్వారానే శ్రీ అబ్దుల్లా ఆ లేఖలను ప్రధానికి, శ్రీ మొరార్జికి పంపించారు

ఈ నెల 2న కలకతాలో శ్రీ జయప్రకాశ్ నారాయణ్‌కు వ్యతిరేకంగా జరిగిన హింసాయుత ప్రదర్శనపట్ల తనవిచారాన్ని ఆయన ప్రధానికి వ్రాసిన లేఖలో వ్యక్తంచేశారు ఈ సంఘటన గురించి పత్రికలలో పడినదే నిజమైతే, ప్రజాస్వామిక విలువలను గౌరవించేవారికి, ప్రజాస్వామ్య జీవన విధానాన్ని పటిష్టంచేయగోరేవారందరికి ఆందోళన కలగడం సమంజసమేనని ఆయన అన్నారు

"ఈ వ్యవహారాన్ని మీరు స్వయంగా విచారిస్తారనీ, అట్టి ప్రవర్తన పునరావృతం కాకుండా చూస్తారనీ ఆశిస్తున్నాను" అని ఆయన తెలిపారు.

గతంలో వారిలో తన రాజకీయంగా విభేదాలున్నా వారిపట్ల తనకు అపరిమిత గౌరవం ఉన్నట్

పంచాంగం

గురువారం, ఏప్రిల్ 10

స్వస్తిశ్రీ చాంద్రమాన జయనామ సంవత్సర పాల్గుణశుక్ల చతుర్దశి రాత్రి గం. 8-24 నిముల వరకు తదుపరి అమావాస్య ఉత్తరాభాద్ర రాత్రి గం. 22-29 నిముల వరకు తర్వాత రేవతి వర్జ్యం ఉదయము గం. 8-38 నిముల నుండి గం. 10-19 నిముల వరకు.

దినమంతయు సర్వసాధారణముగా అశుభము

ఉదయము ప్రయాణములకూ, ఉద్యోగ ప్రయత్నములకూ గృహవాస్తవ్యదు మార్పులకూ శుభముకాదు.

మధ్యాహ్న సాయం సమయాలు వ్యాపారము ఒప్పందములకూ, శుభకరంగ సభలకూ శుభముకాదు

వ్యాపారరంగమందు బంగారము సొత్తులు, పేర్ధర తగ్గును. మానేలు, మానెగింజలు పతి, ఇనప నార యధాతథముగా నుండును.

ఆంధ్రభూమి

గురువారం, ఏప్రిల్ 10

కేరళ రాజకీయాలు

వీక్షణంలో చూసినా మనదేశంలో రాజకీయాలు రసవంతంగా ఉంటాయి. చప్పని క్షణం ఒకటిగూడా ఉండదు; మొత్తం హడావిడి ప్రయోజన రహితమైనది - అంతవరకూ నిజమే గాని చూడ సొంపుగా ఉంటున్నదా లేదా? ప్రజలకు కనీసం వినోదం కలిగిస్తున్నదా లేదా? అదీ ముఖ్యం. ఇంచుమించు ప్రతి రాష్ట్రంలోనూ రాజకీయ రంగంకోలాహలంగా ఉంటుంది. బీహార్, పశ్చిమబెంగాల్, తమిళనాడు ఏ రాష్ట్రాన్ని తీసుకున్నా రక్తివంతమైన రాజకీయాలు నడుస్తుంటాయి. ఏకసమయంలో నలుమూలలా అనేక ఫీట్లు ప్రదర్శింపబడే పెద్ద సర్కసు వంటిది మన జాతీయ రాజకీయ రంగం కేరళను తీసుకోండి అక్కడ ఒక రసగంధాయనం నడుస్తున్నది అధికారంలో ఉన్న యునైటెడ్ ఫ్రంట్‌లోని ముస్లిం లీగ్ నుండి ఆరుగురు సభ్యులు విడిపోయి "పోటీ ముస్లింలీగ్" పెట్టడంతో కొంచెం కథ అడ్డం తిరిగింది. శ్రీ అచ్యుత మీనన్ మంత్రివర్గం మెజారిటీకోల్పోయి సందిగ్ధావస్థలో పడింది. లీగ్‌లో చీలిక చాలదన్నట్టు, అనంతర కర్తవ్యం గురించి ఫ్రంట్‌లోని ప్రతి పార్టీలోనూ విభిన్నాభిప్రాయాలు పొడచూపాయి. మధ్యలో మళ్ళ చిన్న ఆశారేఖ కేరళ అసెంబ్లీలో "అసలు సిసలు కేరళకాంగ్రెస్" అనిఒక పార్టి ఉంది. (అధికార కాంగ్రెస్‌కూ దీనికీ ఎటువంటి సంబంధమూ లేదు) అందులో ఇద్దరే ఇద్దరు అసెంబ్లీ సభ్యులున్నారు. ఇద్దరిలో ఒకాయన పార్టీ నాయకుడు - ఆయనగారు అచ్యుత మీనన్ మంత్రి వర్గానికి తన పార్టి మద్దతు ప్రకటించారు. ఆ రెండు వోట్లు మంత్రి వర్గానికి వస్తే అసెంబ్లీలో యునైటెడ్ ఫ్రంట్‌కూ దాన్ని వ్యతిరేకించే ప్రతిపక్షాలకూ బలాబలాలు ఇంచుమించు సరిసమానంగా ఉంటాయి. వోటింగ్ గనుక జరిగినప్పుడు స్పీకర్ గారి కాస్టింగ్ వోటుతో మంత్రి వర్గం నిలబడవచ్చు; అదీ పరిస్థితి.

అందువలన అచ్యుతమీనన్ మంత్రివర్గం ఇప్పుడేం చేయాలి? త్వరలో అసెంబ్లీని సమావేశ పరచి మంత్రివర్గం పట్ల విశ్వాసాన్ని కోరుతూ తీర్మానం ప్రవేశ పెట్టాలని మీనన్‌గారి ఆలోచన, తీర్మానం నెగ్గితేమంత్రి వర్గానికి గడ్డు ఉండబోదని అంచనాఐతే ప్రదేశ్‌కాంగ్రెస్‌కమిటీ అధిపతి శ్రీ ఎ. కె. ఆంటొని గారు వేరే ఆలోచన చెబుతున్నారు. మెజారిటీ కోల్పోయిన తర్వాతమంత్రివర్గం పదవి కొనసాగడం సముచితం కాదని లోదినదిన గండంగా రోజులు గడిపి కంటె అసెంబ్లీని రద్దు చేసి ఎన్నికలు జరిపిస్తే బాగుంటుందని ఆయనవాదన. ఫ్రంట్‌లోని భాగస్వాములైన సి పి ఐ రెవల్యూషనరీ సోషలిస్టు పార్టి వారు మంత్రి వర్గం కొనసాగాలనే అంటున్నారు. ఐతేవాళ్లలో మళ్లీ రెండు వర్గాల వారున్నారు రెండు పార్టిలలోనూ యువతరం వారు అసెంబ్లీ రద్దు కోరుతున్నారు "అభ్యుదయ వ తిరేక శక్తుల" తోడ్పాటుతో అధికారంలో ఉండటం తమ ఆదర్శాలకు వ్యతిరేకమనివాళ్లు వాదిస్తున్నారు. మొత్తం మీద ముందు కర్తవ్యంతోచనిస్థితిలో అందరూ పరిపరి విధాల ఆలోచిస్తున్నారు ఈ గోదవ వల్ల అక్కడి రాజకీయాలు రక్తివంతమైన ఘట్టాన్ని చేరుకున్నాయి.పాలనాయంత్రాగం స్తంభించిపోయింది. రాజకీయ పార్టిలకు వాటి స్వప్రయోజనాలే ముఖ్యం కాని ప్రజలు ఏమైతే ఏంకావాలి? కాంగ్రెస్‌కు కాని తక్కిన పార్టిలకు కాని తమ అధికారమే తప్ప ప్రజల గోడు అక్కరలేదు.

మొత్తం మీద అక్కడి వ్యవహార చిక్కుముడిపడింది. దాన్ని విడతీయడం తెలివుక పార్టి నాయకులందరూ హుటాహుటిగా ఖేచరీ మార్గంలో ఢిల్లీవెళ్లి ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీ గారికి, కాంగెస్ అధ్యక్షుడు శ్రీ బారువాకు తమసమస్యలు విన్నవించుకున్నారు. కేరళ హోం మంత్రి శ్రీ కరుణాకరన్‌గారు మొన్న శ్రీమతి గాంధీ గారిని సందర్శించి కేరళమంత్రి వర్గం కొనసాగవలసినఅగత్యాన్ని తెలియచేశారు. అంతగా అవసరమైతే మంత్రి వర్గం అధికారంలో ఉంటూనే అసెంబ్లీ రద్దు చేసి ఎన్నికలు జరిపించవచ్చును గాని, పదవులు వదలుకొని ఎన్నికలు జరిపడం కాంగ్రెస్ పార్టికి ప్రయోజనకరం కాదన్నారు ఇదరే ఇద్దరు సభ్యులు కిలసిసలు కేరళ కాంగ్రెస్ పార్టి నాయకుడు శ్రీ జాన్ జాకబ్ గారు శ్రీమతి గాంధీ గారిని కలుసుకొని తమ పార్టి తప్పకుండా మీనన్ మంత్రి వర్గానికి మద్దతునిస్తు దని మాట ఇచ్చారు. అసెంబ్లీ విశ్వాసాన్ని కోరుతూ మీనన్‌గారు తీర్మానాన్ని ప్రతిపాదిస్తే అది తప్పక-డా నెగ్గుతుందన్నారు. ఐతే అలాటి తీర్మానం అగత్యం లేదని తన అభిప్రాయం చెప్పారు "అంతగా ఐతే ప్రతిపక్షాల వారినే అవిశ్వాస తీర్మానాన్ని ప్రతిపాదించనివ్వండి అంతే కాని మనంతట మనమే విశ్వాసం కోరడం దేనికీ" అన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ అసెంబ్లీ రద్దు చేయరాదన్నారు. మంత్రివర్గం కొనసాగి తీరాలన్న వారి వాదనతో శ్రీమతి గాంధీగారు బారువాగారు పూర్తిగా ఏకీభవించారు; అసెంబ్లీ రద్దు కూడా అనవసరమన్నారు ప్రస్తుతం సమస్య ఆ ఘట్టంలో ఉంది మీనన్‌గారు త్వరలో అసెంబ్లీని సమావేశ పరచవచ్చును. ఒకటి రెండు వోట్ల మెజారిటీతో నెగ్గనూ వచ్చును. ఏమైనా దినదిన గండంతో కాలక్షేపం చేయక తప్పదు మరీ పీకమీదికి వచ్చినప్పుడు స్పీకర్ గారి కాస్టింగ్ వోటు సహాయం తీసుకోక తప్పదు. అప్పుడే మంత్రి వర్గం మనుగడ సాధ్యమవుతుంది. కేవలం పదవిలో ఉండటం ఒక్కటే ధ్యేయమైతే ఈ పద్ధతి అనుసరించవచ్చును కాని పాలనాయ త్రాంగం క్రమశిక్షణ సడలి పోతుంది:- కేరళ అసెంబ్లీకి అసలు ఈ సంవత్సరాంతంలో ఎన్నికలు జరుగాలి అంత వరకూ అచ్యుతమీనన్ గారి మంత్రి వర్గం తమ అధికార స్వప్రయోజనాలు చూచుకుంటూ కాలక్షేపం చేయవచ్చును ప్రజా ప్రయోజనాల సంగతి ఎవరికెరుక?

ఎన్నికల ఖర్చులో కొంతయినా ప్రభుత్వం భరించాలని సూచన

కంపెనీల విరాళాలపై నిషేధం తొలగించాలని కూడా కాంగ్రెస్ యం. పి.ల అభిప్రాయం

న్యూఢిల్లీ, ఏ ప్రిల్ 9 (పి.టి.ఐ)

ఎన్నికల సంస్కరణలపై పార్లమెంటరీ కమిటీ, వాంఛూకమిటీలు సూచించినట్టు రాజకీయపార్టీలకయే ఎన్నికల ఖర్చులో కొంతభాగాన్నయినా ప్రభుత్వం భరించాలనే దానికి కాంగ్రెస్‌పార్టీలో అనుకూలాభిప్రాయం ఏర్పడుతున్నట్టు కనిపిస్తున్నది

స్వేచ్ఛాయుతమైన వాతావరణంలో నిష్పక్షపాతంగాఎన్నికలు నిర్వహించేపద్ధతి పార్లమెంటరీ ప్రజాస్వామ్యానికి మరింత బలం చేకూరేట్టు పార్టీ వ్యవస్థ సుస్థిరపడేట్టుచూడడానికివీలుగాఎన్నికల సంస్కరణలు అవసరమని నిన్న, నేడు పద్ధతితో సమావేశమైన కాంగ్రెస్ పార్లమెంటు సభ్యులు అభిప్రాయపడ్డారు

ఈ విషయంలో కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ అధ్యయన బృందం తన సిఫారసులను రూపొందించే ముందు సభ్యుల అభిప్రాయాలు తెలుసుకొనడానికే ఈ సమావేశాల ఉద్దేశ్యమని భావిస్తున్నారు.

ఆ రెండు సమావేశాలలో శ్రీయుతులు జగజీవన్‌రామ్, స్వరణ్‌సింగ్, చవాన్, ఉమాశంకర్ దీక్షిత్, రఘురామయ్య, గోఖలే, బ్రహ్మానందరెడ్డి ఓమ్ మెహతా, కాంగ్రెస్ అధ్యక్షుడు బారువా హాజరైనారు

ఎన్నికల పద్ధతిలో ఎటువంటి మార్పులకు సంబంధించి కమ్యూనిస్టు పార్టీ ఈవరకే తనఅభిప్రాయాలు ప్రకటించింది- శ్రీ జయప్రకాశ్ నారాయణ్ ఈ నెల 12వ తేదీన ఇక్కడ ఏర్పాటుచేసిన సమావేశంలో మిగతా ప్రతిపక్ష పార్టీలు తమ ప్రతిపాదనలు రూపొందించవచ్చని భావిస్తున్నారు.

కంపెనీల విరాళాలపై నిషేధం తొలగించాలనీ, ఏకసభ్య ఎన్నికల కమిషన్ పద్ధతిని కొనసాగించాలనికూడా కాంగ్రెస్ సభ్యులు అభిప్రాయపడ్డారు.

నామినేషన్ పత్రాలు గుర్తింపుపత్రాలు వోటర్ జాబితాలు మొదలైనవాటిని ఉచితంగా అభ్యర్థులకు సరఫరా చేయాలని పలువురు సూచించారు.

ఢిల్లీలో మార్చి 6 నాటి జె. పి. సభకు హాజరైన వారి సంఖ్య 80 వేలు

న్యూఢిల్లీ, ఏ ప్రిల్ 9 (పిటిఐ)

గత నెల 6వ తేదీనాడు న్యూఢిల్లీలో శ్రీ జయ ప్రకాశ్ పసంగించిన బహిరంగ సభకు హాజరైన వారిసంఖ్య 80 వేలు అని సూరంగా అంచనా వేయడం జరిగిందని నేడు లోక్‌సభలో దేశీయాంగ శాఖ ఉపమంత్రి శ్రీ ఎఫ్ హెచ్. మొహిసిన్ వివరించారు.

వెలిదండ్లలో అరెస్టు చేసినవారిని కోర్టులో హాజరుపరచాలని విజ్ఞప్తి

హైదరాబాద్, ఏ ప్రిల్ 9

వరంగల్ జిల్లా జనగామతాలూకాలోని వెలిదండ్లగ్రామంలో జనగామ పోలీసు గతనెల 25వ తేదీన భీష్మాచారి, ఎన్. మోహన్‌రెడ్డి, పి పాండురంగం, పి. రామపాణి, పి వెంకటయ్య, ఎన్. రాజ్ రెడ్డి, డి గిరిజామనోహర్, ఎం. డి. ముంతాజ్, బి. శేషరాజ, ఎం. రామాచారి వడెర రామస్వామి మరికొందరిని ధిక్కరించి చేశారు. 23వ తేదీన హైదరాబాదులో ప్రజాకరరెడ్డిని వరంగల్‌లో యాదగిరిని అరెస్టు చేశారని రాత్రి పౌరహక్కుల కమిటి తెలుపుతున్నది. అరెస్టుచేసిన ఈ వ్యక్తులందరినీ ఇంతవరకు కోర్టులో హాజరుపరచలేదని భారత రాజ్యాంగాన్ని అనుసరించి అరెస్టుచేసిన 24 గంటలలోగా న్యాయస్థానంలో హాజరుపరచవలసి ఉంటుందని పౌరహక్కుల కమిటీ ఒక పత్రికా ప్రకటనలో తెలియచేసింది వారినివెంటనే కోర్టులో హాజరు పరచాలని, ఇంతవరకు హాజరుపరచక పోవడానికి బాధ్యులైన పోలీసు అధికారులమీద చర్య తీసుకోవాలని ఈ కమిటి ప్రభుత్వాన్ని కోరింది.

సిద్దిపేటలో జీపు డ్రైవరుకు కత్తిపోట్లు

సిద్దిపేట, ఏప్రియల్ 9 (హి.స.)

తన ఇంటిముందు జీపునిలిపి, జీపులోని దిగిపోతున్న అహ్మద్‌ను లోపలిమంది అజ్ఞాతవ్యక్తులు 'సోమవారంరాత్రి కుడికాలు చీలమండపై కత్తితో పొడిచి పరారయినారు. ఆ అజ్ఞాతవ్యక్తులను పట్టుకోవడానికి చేసిన ప్రయత్నాలు విఫలమయ్యాయి.

తెలుగు మహాసభలను విజయవంతం చేయాలని విద్యార్థినాయకులవిజ్ఞప్తి

హైదరాబాద్, ఏప్రిల్ 9

ప్రపంచ తెలుగు మహాసభలను రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్నందుకు వివిధ దేశాలలోని తెలుగువారు ఒక వేడుకపైకి వచ్చే అవకాశాన్ని కల్పిస్తున్నందుకు విద్యార్థి యువజన నాయకుడు మెదకు సు బహ్మణ్యం మధుసేని శ్రీరాములు, వెంకమ్మ తదితరులు ఒక పత్రికా ప్రకటనలో అభినందించారు.

పై సభలకు గ్రామాల నుండి జిల్లాల నుండి అధిక సంఖ్యలో ప్రజలు హాజరు కావాలని వారు కోరారు.

గెడ్డిలుప్పి గ్రామం అగ్ని ప్రమాదంలో నలుగురి మృతి

225 ఇళ్లు దగ్ధం

హైదరాబాద్, ఏ ప్రిల్ 9 (పి. టి. ఐ)

శ్రీకాకుళం జిల్లాలోని గెడ్డిలుప్పి గ్రామములో నీన్న సంభవించిన ఒక అగ్ని ప్రమాదంలో 14 సంవత్సరాల బాలికతో సహా నలుగురు వ్యక్తులు మరణించారు. ఈ ప్రమాదంలో ఒక ఆవు, దూడకూడ చనిపోయినట్టు నేడక్కడికి అందిన అధికార సమాచారం వల్ల తెలుసున్నది.

ఒక ఇంటిలో వంటచేస్తుండగా ఈఅగ్ని ప్రమాదం సంభవించినది. పశువులొట్టాలు పూరిళ్లతో సహా మొత్తం 225 గృహాలు పరశురామప్రీతి అయ్యాయి.

'జీడిమట్ల జీపుప్రమాదం సందర్భంగా అరెస్టు అయినవ్యక్తిఇరానీకాదు'

పోలీస్ డిప్యూటీ కమిషనర్ భాస్కరరావు వివరణ

హైదరాబాద్, ఏ ప్రిల్ 9 పి.టి.ఐ)

జీడిమట్లవద్ద గత ఆదివారం సంభవించిన జీపుప్రమాదం సందర్భంగా అరెస్టు అయినవ్యక్తి ఇరాన్ జాతీయుడని వార్తలు వచ్చాయని ఇది నిజం కాదని, అప్పుడు భారత జాతీయుడేనని పోలీస్ డిప్యూటీ కమిషనర్ (ట్రాఫిక్) శ్రీ భాస్కరరావు నేడు స్పష్టం చేసారు.

నిజామాబాద్ మార్కెట్ కమిటి ఉద్యోగుల సభ

నిజామాబాద్, ఏ ప్రిల్ 9

నిజామాబాద్‌జిల్లా మార్కెటింగ్‌కమిటి నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘ సర్వ సభ్యసమావేశం ఈ నెల 6వ తేదీన జరిగినది. ఈ సమావేశములో కేంద్ర సంఘం అధ్యక్షులు శ్రీ బి. ఓదయ్య మాట్లాడుతూ మార్కెటింగ్ కమిటీలలో పనిచేసే నాల్గవ తరగతి ఉద్యోగులకు ప్రభుత్వం వారు పెన్షన్స్ మంజూరు చేయాలని విజ్ఞప్తి చేసారు

ఈ సమావేశంలో జిల్లా సంఘ అధ్యక్షులు శ్రీ బి సాంబయ్య, మార్కెటింగ్ కమిటి సంఘ అధ్యక్షులు శ్రీ మహమ్మద్ ఇస్మాయిల్ ఉపన్యసించారు.

ముడిఫిలిమ్ ఫ్యాక్టరీ పైళ్ళ గల్లంతుపై దర్యాప్తు

న్యూఢిల్లీ, ఏ ప్రిల్ 9 (పి.టి.ఐ)

ముడిఫిలిమ్ ఫ్యాక్టరీ నిర్మాణ ప్రతిపాదనకు సంబంధించిన పైళ్ళు గల్లంతైనవనీ, దాధ్యతా నిర్ణయానికై దర్యాప్తు జరుగుతున్నదని పరిశీలనలు, పౌర సరఫరాల శాఖ సహాయ మంత్రి శ్రీ బి పి మౌర్య నేడు లోక్‌సభలో అన్నారు

నేడు దక్షిణమధ్యరైల్వే జనరల్ మేనేజరు రేడియో ప్రసంగం

సికిందరాబాద్, ఏ ప్రిల్ 9

దక్షిణమధ్యరైల్వే పనిచేసున్న తీరు తెన్నులపై జనరల్ మేనేజర్ శ్రీ కె.ఎస్. రాజన్ రేపు రాత్రి 9.15 గంటలకు రేడియోలో పసంగిస్తారు.

ఆకాశవాణి హైదరాబాద్-ఎ కేంద్రం వారు పసారంచేసే ఈ పసంగాన్ని విజయవాడ, విశాఖపట్నం, కడప కేంద్రాలనుండి కూడా వినవచ్చు.

'గాడ్‌ఫాదర్ పార్ట్-2'కు 6 ఆస్కార్ అవార్డులు

లాస్‌ఏంజిల్స్, ఏ ప్రిల్ 9 (రాయిటర్)

సంవత్సరపు అత్యుత్తమ చిత్రం అవార్డులోసహా ది గాడ్‌ఫాదర్ పార్టు-2 చిత్రానికి ఆరు ఆస్కార్ అవార్డులు లభించాయి.

డైరెక్టర్ ఫ్రాన్సిస్‌ఫోర్డ్ కొప్పోలా, నవలా రచయిత మేరియా పూజో సృష్టించిన ఈ చిత్రం కొత్తదికార్టు నలకొల్పినది. "గాడ్ ఫాదర్ పార్టు-1"కూడా ఇదివరకు అవార్డు లభించినది.

బెస్టు ఫిలిమ్ అవార్డుకు లోడు కొప్పోలాకు బెస్టు డైరెక్టర్ అవార్డు, రాబర్ డినీరోకు ఉత్తమ సహాయనటుడుగా అవార్డు లభించాయి.

"హారీ అండ్ టాంటో"లో నటించిన ఆర్థు కార్నీకి ఉత్తమ నటుడుగాను."ఆల్స్ దజ్‌నాట్ లిప్ హెయిరీ ఎనిమోర్"లో నటించిన ఎలన్‌బర్స్టీకి ఉత్తమనటి అవార్డు లభించినవి.

"మర్డర్ ఆన్ ది ఓరియంట్ ఎక్స్‌ప్రెస్"లో నటిచిన ఇన్‌గ్రెడ్ బెర్గ్‌మన్ ఉత్తమ సహాయనటి అవార్డు పొందారు.

వియత్నామ్ యుద్ధాన్ని చిత్రించిన "హార్ట్స్ అండ్ మైండ్"చిత్రానికి ఉత్తమ డాకు మెంటరీ అవార్డు లభించింది. ఆ చిత్ర దర్శకుడు బెర్టోల్డ్ బ్రెచ్ అవార్డు స్వీకరిస్తూ "వియత్నామ్ విమోచన కాబోతున్న తరుణంలో మన మిత్రదేశం సమావేశం కావటం విశేష"మని అన్నారు. 3 వేలమంది ప్రేక్షకులు హర్షధ్వానాలు చేశారు.

ఉత్తమ విదేశీ చిత్ర అవార్డు "ఆమర్ కార్డ్స్" సమర్పించిన ఇటాలియన్ ఫెడరికో ఫెల్లినికి లభించాయి.

ఆహార ధాన్యాల ఉత్పత్తి బాగా పెరిగినదని లోక్‌సభలో పిండే ప్రకటన

న్యూఢిల్లీ, ఏ ప్రిల్ 9 (పిటిఐ)

రబ్బీ పంటకాలంలో గోధుమ దిగుబడి విషయంలో రికార్డుసాధించగలమని ప్రభుత్వ సాయశాఖ సహాయమంత్రి శ్రీ ఎ.పి. షిండే నేడు లోక్‌సభలో పకటించారు. గోధుమ దిగుబడి 270 లక్షల టన్నులదాకా ఉండవచ్చునని అంచనావేసారని ఆయన చెప్పారు.

ఈ సంవత్సరం రబ్బీపంట దిగుబడి మొత్తం 440 లక్షల టన్నులదాకా ఉండవచ్చునని ఆయన చెప్పారు.

ఆహార వ్యవసాయశాఖ పద్దులపై జరిగిన చర్చలో జోక్యం కల్పించుకుంటూ 1974 సెప్టెంబర్‌నుండి 1975 మార్చి మధ్యకాలంలో కాయధాన్యాల ధరలు ఏడు నుండి ఎనిమిది శాతందాకా పడిపోయాయని శ్రీ షిండే అన్నారు. అంతకుముందు సంవత్సరం అదేకాలంలో వాటి ధరలు 16 శాతం పెరిగాయని మంత్రి చెప్పారు.

ఈ సంవత్సరం బియ్యం ఉత్పత్తి 410 లక్షల టన్నులు, చమురుగింజల ఉత్పత్తి 870 లక్షల టన్నులు. చెరుకు ఉత్పత్తి 140 లక్షల టన్నులు ఉండవచ్చునని అంచనా. దేశంలో ఆహారోత్పత్తి జనాభా పెరుగుదలతోసమానంగా పెరుగుతున్నదని, ఇదిచాలా ప్రోత్సాహకమైనఅంశమని ఆయన అన్నారు.

వ్యవసాయోత్పత్తులు పెరగడంవల్ల ధరలు తగ్గుముఖం పట్టాయన్నారు. అక్రమ నిల్వలను అక్రమరవాణాను అరికట్టడానికి ప్రభుత్వం గైకొన్న చర్యలుకూడా ధరలు తగ్గడానికి దోహదంచేసున్నాయన్నారు.

మన ఆర్థిక వ్యవస్థ పుంజుకుంటున్నదని చెబుతూ విదేశీమారక దివ్య పరిస్థితి చాలా గడ్డుగా ఉన్నప్పటికీ 7 వందల కోట్ల రూపాయల ఆహార ధాన్యాల దిగుమతికి ప్రభుత్వం ఏర్పాట్లుచేసినదని ఆయన చెప్పారు. ఆహార ధాన్యాల దిగుమతికై ప్రభుత్వం ఇంతపెద్ద మొత్తం ఖర్చు చేయడం బహుశా ఇదే ప్రథమం. రసాయనిక ఎరువుల దిగుమతికై 5 వందల కోట్లు ఖర్చయినది.

ఆహార కార్పొరేషన్‌పై వచ్చిన విమర్శలను ఖండిస్తూ ఇంత తక్కువ వ్యయంతో మరెక్కడా సరకులరవాణా చేయలేదన్నారు.

గుజరాత్‌లో వర్షాభావపరిస్థితి లున్నప్పటికీ చమురుగింజల ఉత్పత్తి సంతృప్తికరముగా ఉన్నదన్నారు.

నేడు ఐ.ఎన్.టి.యు.సి. డెలిగేట మహాసభ

హైదరాబాద్, ఏ ప్రిల్ 9

ఐ.ఎన్.టి.యు.సి. రాష్ట్రశాఖ డెలిగేట్లు, క్రియాశీల కార్యకర్తల మహాసభ రేపు 10వ తేదీ ఉదయం 10 గంటలనుండి సాయంత్రం 6 గంటల వరకు గాంధీ భవనంలో జరుగుతుంది.

ఈ మహాసభలో ఉపయంపూట కార్మిక సమస్యలు, సంస్థాగత వ్యవహారాలుచర్చకు వస్తాయి. సాయంత్రం 5 గంటలకు ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు ప్రసంగిస్తారు. కేంద్ర పునరావాసశాఖ సహాయ మంత్రి శ్రీ జి. వెంకటస్వామి, రాష్ట్ర కార్మికమంత్రి శ్రీ టి. అంజయ్య పనేత శాఖ మంత్రి శ్రీ కె. వి. కేశవులు, పంచాయతీరాజ్‌శాఖ మంత్రి శ్రీలుకలాపు లక్ష్మణదాసు, నగర కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ యస్.ఆర్. వెంకటేశం, శాసన సభ్యులు శ్రీ నాగంకృష్ణ, జి. ఈశ్వర్ ప్రసంగిస్తారు.

ఈ మహాసభలను విజయవంతం చేయాలని శ్రీ యస్. ఆర్. వెంకటేశం, శ్రీ జి. ఈశ్వర్, శ్రీ బాల్‌రాజ్, శ్రీ మహమ్మద్ నౌస, శ్రీ నాగయ్యరెడ్డి, శ్రీ సీతాపతి శ్రీ యస్ ఆర్ మల్లేశం, శ్రీ శంకర్‌రావు, శ్రీ భాజామొయినొద్దీన్, శ్రీ యస్. వి సత్యనారాయణ, శ్రీ సుదర్శన్ ఒకప్రకటనలో కోరారు.

రైల్వే హాకీపోటీలో సెంట్రల్ రైల్వే సెమిఫైనల్స్ చేరిక

హైదరాబాద్, ఏ ప్రిల్ 9 (పి.టి.ఐ)

అంతర్‌రైల్వే హాకి టోర్నమెంటులో సెంట్రల్ రైల్వేజట్టు సెమిఫైనల్స్‌కు చేరినది. బి గ్రూపులో అగ్రస్థానం సాధించడంద్వారా సెంట్రల్ రైల్వే సెమిఫైనలుకు పచ్చినది.

భారత, నేపాల్ మధ్య జీవితావసర వస్తువుల రవాణాకు ఏర్పాట్లు

గోరఖ్‌పూర్, ఏ ప్రిల్ 9 (పి.టి.ఐ.)

భారత, నేపాల్ సరిహద్దులలోని జనవాసంలేని పాంతాలలో భూమిని ఆక్రమించుకున్న ఉభయ దేశాలవానీ తొలగించాలని అధికారులు స్థానిసమావేశంలో నిన్న నిర్ణయించారు.

జీవితావసర వస్తువులరవాణా స్వేచ్ఛగా సాగేట్టు చూసేనిమిత్తం కస్టమ్స్ అధికారుల వల్ల వచ్చే చిక్కులను పూర్తిగా తొలగించాలనికూడా నిర్ణయించినట్టు నేపాల్ ప్రతినిధివర్గ నాయకులు ఎన్.బి. శ్రేష్ఠి చెప్పారు.

నేపాల్‌నుండి ఉత్తర ప్రదేశ్‌కు స్వేచ్ఛగా నయినా రవాణాఅయేట్టు చూడాలని ఉభయ దేశాల అధికారులూ అంగీకరించారు. భారత దేశంలోని ఇతర ప్రాంతాలకు కూడా బియ్యం ఎగుమతికి అవకాశం కల్పించాలనే నేపాల్ అభ్యర్థనను తరువాత పరిశీలిస్తారు.

అభివృద్ధి స్థాయినిబట్టి ఉద్యోగావకాశాలు

లోక్‌సభలో మంత్రి శుక్లా వివరణ

న్యూఢిల్లీ, ఏ ప్రిల్ 9 (పి.టి.ఐ)

నిరుద్యోగుల వివరాలను పణాళికా సంఘం సేకరించదని, అంచనాలుమాత్రం చేస్తుందని ప్రణాళికాశాఖ సహాయ మంత్రి శ్రీ వి. పి శుక్లా నేడు లోక్‌సభలో ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ చెప్పగా, "ప్రణాళికా కార్యక్రమాలకు పరిమితమైనదా" అని కాంగ్రెస్ సభ్యుడు శ్రీ బి. ఆర్. భగత్ ప్రశ్నించారు

సరిపడిన గణాంకపదార్థాలు లేకపోతే నిరుద్యోగులకు ఉపాధి కల్పించే పథకాలను ఏ విధంగా రూపొందిస్తారనికూడా సభ్యుడు ప్రశ్నించారు

"ప్రణాళికకు విరామ"మనేది లేదని మంత్రి స్పష్టం చేసారు.

పని లక్షల మందికి ఉపాధి కల్పించేందుకు చేపట్టిన కార్యక్రమాన్ని విరమించుకోలేదని, అయితే వ్యయానికి తగిన ఫలితం కనిపించనందున ఆకార్యక్రమాన్ని సవరించామని మంత్రి చెప్పారు.

ఉపాధి కల్పనకు పస్తుతం తున్న పథకాల పనితీరుగురించి ప్రశ్నించగా, ప్రజా సౌకర్యం, ఇరిగేషన్ సౌకర్యాలు గ్రామీణ పరిశ్రమల అభివృద్ధిలో గ్రామీణ పాంతాలలో ఉపాధి లభిస్తుందనీ, వాణిజ్య పారిశ్రామిక రంగాల విస్తరణమువల్ల పట్టణ పాంతాలలో ఉద్యోగావకాశాలు లభిస్తాయని సాంఘిక సేవా రాష్ట్ర కమాలవల్ల గణనీయమైన సంఖ్యలో ఉద్యోగాలు లభిస్తాయని మంత్రి సమాధానమిచ్చారు.

బతుకే ఒక పెద్ద బరువుగా పయాలైన పట్టణ పాంతాలలోని పేదవారి పిల్లలకి ఉద్యోగావకాశాలు హెచ్చుగాఉన్న ప్రస్తుత పరిస్థితిని ఏ విధంగా పరిష్కరించాలో తమకు తెలియదని ఆయన చెప్పారు.

చొక్కారావు ప్రకటన

(1వ పేజీ తరువాయి)

వసతిని బయటినుండి వచ్చే పతినిధులకు కల్పిస్తారు ఎవరైనా తమఇండ్లలో ప్రతినిధులకు వసతిని కల్పించదలుస్తే వారుఎం.ఆర్. టాగూర్‌కు 27458లేక 35574 నెంబర్లకు ఫోన్ చేసి తెలుపాలి. బయటి రాష్ట్రాలనుండి వచ్చే ప్రతినిధుల వసతి సౌకర్యాలను టూరిజం డైరెక్టర్ మహారాజ్‌కరణ్ ఫోన్లు 27028లేక 45604) ఎం ఆర్. టాగూర్ చూస్తారు. ఇతర రాష్ట్రాలనుండి వచ్చే ప్రతినిధులలో వాట్లలో వసతి కల్పించని వారికి పనిలో మహావిద్యాలయ హాస్టల్, నాంపల్లి మ్యూనిసిపల్ వి శాంతి గృహంలో ఉదయపు పలహారం భోజన ఏర్పాట్లు చేస్తారు. మాజీ మేయర్ బి. కిషన్‌లాల్ ఈ ఏర్పాట్లను చూస్తారు.

హోటళ్ళు ఇతర స్థలాలలో వసతి సౌకర్యాలను కల్పించే ప్రతినిధులకు ఆయా వివరాలలో ఎప్పటికప్పుడు సమాచార కేంద్రాలు అవసర సదుపాయాలను కలుగచేస్తాయి. హోంశాఖ కార్యదర్శి పి వి. రమ్మం, ఆరోగ్యమంత్రి కె రాజయ్య, పి.డబ్ల్యూ.డి. మంత్రి సి.హెచ్. వెంకటరావు ఈ ఏర్పాట్లను పర్యవేక్షిస్తారు.

రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలనుండి వచ్చిన ప్రతినిధులకు లాల్‌బహదూర్ స్టేడియం సమీపంలోగల పి వి రంగస్థలాలలో ఉచితవసతి కల్పిస్తారు. వీరివసతి సౌకర్యాలను గ్రామజాతివృత్తి మంత్రి పండరీమారెడ్డి చూస్తారు. రాష్ట్రంలోని వివిధ స్థలాలనుండి వచ్చే ప్రతినిధులను రైల్వే స్టేషన్లు, బస్‌స్టేషన్‌నుండి మదర్ సెంటరీయా మహాసభల వసతి, రిజిస్ట్రేషన్ ఎ.పి. మహారాష్ట్ర కేంద్ర కార్యాలయానికి రవాణా సౌకర్యాలను కలుగచేస్తారు.

దక్షిణమధ్య రైల్వేజంక్షన్ నగరాలనుండి వచ్చే రైళ్లకు అదనపు బోగీలను ఏర్పాటుచేస్తారు. మహాసభ తర్వాతఇక్కడినుండి వెళ్ళేరైళ్లకు కూడా అదనంగా బోగీలను ఏర్పాటు చేస్తారు- మహాసభల సందర్భంగాసబర్బన్ రైళ్లను కూడా పెంచుతారు. ఈ మహాసభలకు వచ్చే ప్రతినిధుల తిరుగు ప్రయాణానికై రిజర్వేషన్ ఏర్పాట్లు చేయడానికి రైల్వేవారు లాల్‌బహదూర్ స్టేడియంలో బుకింగ్ ఆఫీసును పెడుతున్నారు.

12వ తేదీన ఊరేగింపు

ప్రపంచ తెలుగు మహాసభల సందర్భంగా 12వ తేదీన పగలు పాలుగు గంటలకు బారామీనార్‌నుండి కాకతీయనగర్ (లాల్‌బహదూర్ స్టేడియం) వరకు జరిగే ఊరేగింపులో అధికసంఖ్యలో జనం పాల్గొని విజయవంతం చేయాలని విద్యార్థి యువజన సంస్థలు సన్నాహాలు ప్రారంభించాయి.

ఈ సందర్భంగా సికిందరాబాద్ గ్రేయిన్ బజారు ధర్మశాలలో భారతజాతీయవిద్యార్థి సంఘం సికిందరాబాద్‌శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులు యువజనుల సమావేశం జరిగింది. విద్యార్థియువజన కన్వీనర్ సి. హెచ్. వెంకటేశ్వరరావు ఈ సమావేశానికి అధ్యక్షతవహించారు. కార్మికమం

సంస్కృతి, కళాసంపదను పెంపొందించే ప్రత్యేక ప్రదర్శన

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 9

పవిత్ర తెలుగు మహాసభల సందర్భంగా ఏడు రోజుల పాటు నగరంలోని ఆంధ్రులు తమ సంస్కృతి, అందాలు పురాతన సంపదను ప్రదర్శించే ప్రత్యేక ప్రదర్శనశాలగా మారుతున్నది. సాంఘిక సంక్షేమశాఖ మంత్రి శ్రీ భాదం శ్రీరామమూర్తి పత్రికా విలేకరులకు తెలియపరిచారు.

ఈ ప్రదర్శనలో ఆశోకుని కాలమునుండి ఆధునిక యుగం వరకు తెలుగు జిల్లాలలో వచ్చిన సంస్థానాలన్నీ చూపే శిలాశాసనాల ప్రతిరూపాలను మరి మరి వరుసలలో అమర్చారు. మిగిలిన జిల్లాలలో ఆంధ్ర శిల్పకళా వైభవాన్ని చూపే 600కంటే ఎక్కువ చిత్రపటాలను ఉంచారు. వీటిలో హిందువ దేవతల విగ్రహాలే కాక బౌద్ధ శిల్పాలు కూడా ఉన్నాయి. కవిత్రయ, పిల్లలమర్రి తత్వకారులలో నివసించిన అనేక కవులు.

ఏనుగు తుదకు వరుసలలో ఒకభాగంలో పాలనా సౌధాలు గ. ముఖ్యులు కట్టించిన పూర్వం కవిల సంపత్సరాలనాటి కట్టడాలు రాగి శిలలు ఉన్నాయి. అదేవరుసలో ఇంకొక భాగంలో పురాణ నాటకములనుండి అనువాదాలు వచ్చినవారి నాటకములనుండి రకరకాల నాటకములు ఉంచారు. వీటిలో పోతన భాగవతుల కాలమునకు విజయనగర సామ్రాజ్యానికి బంగారు నుడులమధ్య పుట్టాయి. ఒక భాగంలో వారిచే వ్రాయబడిన పుస్తకాలు కూడా పెట్టారు.

మొదట ఆంధ్రులలోని ముఖ్యులలో అందాలు ఎల్లోరా కుడ్య చిత్రాలకు జలాలుదీన్ గీశారని, వాటిని పదర్శించడానికి తగిన కోటులేదని శ్రీ ఎస్. రామేశన్ వివరించారు. పదర్శనం అనుమతిస్తే ఈనిత్యాలను కొన్ని భాగాలుగా విడదీసి మూడు నెలలకొకసారి కొత్తవి తాలను పదర్శించే ఏర్పాటు చేయగలమని చెప్పారు.

ఈ పదర్శనశాల ఆవరణను అనుకొని అర్ధచంద్రాకారంగా నిర్మించిన వరండాలో కెన, బౌద్ధ, హిందూ శిలాశాసనాలు ఉంచారు సుమారు 600శిలాశాసనాలున్నాయి. అమరావతి చెంచవరం, ఉప్పుగుండూరు లలో లభ్యమైన బౌద్ధస్తూపాలలో దొరికిన శిలాశాసనాలు కూడా వీటిలో ఉన్నాయి.

తిరుపతి వెంకటేశ్వరస్వామి ఆలయం లోకల శ్రీకృష్ణదేవరాయులు తిరుమలదేవి చిన్నాదేవి విగ్రహాలు నెలవెత్తుపర్యతయాలు ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌లో తయారుచేసి పదర్శనశాల మధ్యలో ముఖద్వారానికి ఎదురుగా ఉంచారు. రంగుపేసినందున రాగి పుగహాలపలె కనిపించే ఈ విగ్రహాలు ప్రత్యేక ఆకర్షణగా ఉన్నాయి. అలాగే రాష్ట్ర దేవాలయాలలో సంభాగంలో ఉన్న నిర్మాణాల పతిమాపలకాలు నాలుగు అయిదువరుసలు ఉంచారు. అలాగే వివిధ ఆంధ్రరాజులు ఇచ్చిన దానశాసనాలు రాగిపై పదర్శిస్తున్నారు. ఇవి అసలువే సుమారు 60 ఉన్నాయి.

తెలుగు మహాసభల సందర్భంగా 18న కవిసమ్మేళనం

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 9

పవిత్ర తెలుగు మహాసభల సందర్భంగా ఈ నెల 18వ తేదీ మధ్యాహ్నం 3 గంటలనుండి 6 గంటలవరకు ఇందిరా గాంధీ స్టేడియంలో కవిసమ్మేళనం జరుగుతుంది. ఆస్థానకవి శ్రీ విశ్వనాథ సత్యనారాయణ అధ్యక్షతవహిస్తారని మహాసభల కార్యక్రమ కమిటీ అధ్యక్షులు, సాంఘిక సంక్షేమ సాంకేతిక విద్యాశాఖల మంత్రి శ్రీ భాదం శ్రీరామమూర్తి తెలిపారు.

డాక్టర్ సి. నారాయణరెడ్డి, శ్రీ దాశరథి, శ్రీ కుందుర్తి ఆంజనేయులు, శ్రీ గుంటూరు శేషేంద్రశర్మ, శ్రీ జె. బాపురెడ్డి, శ్రీ పానమూరుల మదనాచార్యులు, శ్రీ యస్. రాజన్నకవి, శ్రీ సి. వి. సుబ్బన్న శతావధాని, శ్రీ కొలకలూరి ఈనాక్, శ్రీ పుట్టపర్తి నారాయణాచార్యులు, శ్రీ ఆరుద్ర, శ్రీ ఎల్లోరా, శ్రీ బోయి భీమన్న, శ్రీ అంధ్యాల నాగేశ్వరశాస్త్రి, శ్రీమతి రాయప్రోలు కృష్ణకుమారి, శ్రీ జ్ఞానపీఠకవి, శ్రీ మధునాపంతుల సత్యనారాయణశాస్త్రి, డాక్టర్ అరవింద పట్టేశం, శ్రీ గుంటూరు శేషేంద్రశర్మ, శ్రీ దాసి లక్ష్మయ్య పాల్గొంటారు.

భువన విజయం

కవిసమ్మేళనం తరువాత గండుసేపు ఆదేశములో భువన విజయం జరుగుతుంది. శ్రీ పి. జగదీశ్వర్‌రావు శ్రీకృష్ణదేవరాయలుగా, శ్రీ జె. మాధవరాంమశర్మ తిమ్మరుసుగా, డాక్టర్ దివాకర్ల వెంకటావధాని పెద్దనగా, డాక్టర్ పి మాధవశర్మ ముక్కుతిమ్మనగా, శ్రీ ముదిగొండ వీరభద్రమూర్తి హంపట్టిగా, శ్రీ తిరుమల శ్రీనివాసాచార్య రామభద్రవిగా, శ్రీ బృందావనం రంగాచార్యులు మాదయగారిమల్లనగా, డాక్టర్ జి. వి. సుబ్రహ్మణ్యం తెనాలిరామకృష్ణుడుగా, శ్రీ ఉత్తుల సత్యనారాయణాచార్యులు పింగళిసూరన్నగా, శ్రీ కప్పగంతుల లక్ష్మణశాస్త్రి భట్టుమూర్తిగా, శ్రీ పి. కృష్ణమూర్తిశాస్త్రి సంకుశాల నృసింహకవిగా, డాక్టర్ ముదిగొండ శివ ప్రసాద్ తుమ్మలగా, శ్రీ కె. రాజన్నశాస్త్రి సంస్కృత పండితుడుగా వ్యవహరిస్తారు.

నూజివీడు తాలూకాలో మంచినీటి సౌకర్యాల కల్పనకు పథకం

విజయవాడ, ఏప్రిల్ 9 (పి.టి.ఐ)

కృష్ణాజిల్లా నూజివీడు తాలూకాలో అనావృష్టికి గురిఅయిన పాంతాలలో మంచినీటి వెడడి సమస్య పరిష్కారానికై వెంటనే అమలుజరిపే పథకాన్ని రూపొందించాలని అధికారపూర్వకంగా తెలిసినది. ప్రభుత్వం లక్షా 70 వేల రూపాయలను మంజూరు చేసినది. పథకాన్ని అమలు జరపడానికి వెంటనే చర్యలు గైకొంటున్నారు.

భువనగిరి శారదా విద్యానికేతన్ వార్షికోత్సవం

భువనగిరి, ఏప్రిల్ 9

శారదా విద్యానికేతన్ వార్షికోత్సవాలు నాలుగురోజులపాటు ఇటీవల జరిగాయి. యువతుల దినోత్సవానికి తుమ్మల లక్ష్మారెడ్డి అధ్యక్షత వహించారు. ఆలిండియా రేడియో కళాకారులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. మహిళాదినోత్సవాలకు పిల్లల దినోత్సవాలకు పద్మారాజేశ్వర్ అడ్వొకేట్ అధ్యక్షతవహించారు.

గత పదసంవత్సరాలుగా ఈ సంస్థ మహిళా శక్తి సాంఘికసంక్షేమ రంగాలలో కృషిచేస్తున్నది. రాష్ట్రప్రభుత్వ సహాయంతో ఒక ప్రాథమిక పాఠశాలను, సాంఘిక సంక్షేమ సలహామండలి తోడ్పాటుతో బాలవాడి, వయోజన విద్యా తరగతులు, బాలింతల పోషకాహార పంపిణీని ఈ సంస్థ నిర్వహిస్తున్నది.

సికిందరాబాద్ నగరాన్ని ఆకర్షణీయం చేయడానికి మునిసిపాలిటీ కృషి

(ఆంధ్రభూమి ప్రతినిధి)

సికిందరాబాద్, ఏప్రిల్ 9

ప్రపంచ తెలుగు మహాసభల సందర్భంగా సికిందరాబాద్ నగరాన్ని పరిశుభ్రంగా ఉంచడానికి ఆకర్షకంగా చేయడానికి మునిసిపల్ కార్పొరేషన్ అధికారులు కృషి చేస్తున్నారు.

రోడ్లపూడికలో ఉండే టాపికి ఐలాండ్‌లకు పెయింట్లు వేశారు. మునిసిపల్ భవనాలకు రంగులు వేశారు. విద్యుత్ దీపాలు వరుసగా వీధులలో టాట్‌లైటు చేస్తున్నారు. మునిసిపాలిటీవారు ఆర్చీలను నిర్మిస్తున్నారు.

ఈ సభల సందర్భంగా శ్రీ లంకనుండి సమీప వ్యాపారస్తుడు ఎ. ఎం. రాజు నాయకత్వంలో ఒక ప్రతినిధివర్గం ఇక్కడకు వస్తున్నది.

హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్

టౌన్ ప్లానింగ్ సెక్షన్

ఏప్రిల్ 6, 1975

ప్రకటన

హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (భవనములు) బై లాస్, 1972 బై లా 76తో కలిపి చదివిన హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ చట్టం సెక్షన్ 480 మరియు 618లోగల నిబంధనల ప్రకారం దిగువ యోగ్యతను కల్గి, లైసెన్స్‌డ్ సర్వేయరి ఆర్కిటెక్ట్ లేదా ఇంజనీరుగా సేవ చేయాలని అభిలషించే పతిపాదన అప్లికేషన్లను లైసెన్స్‌డ్ సర్వేయర్, ఆర్కిటెక్ట్ లేదా ఇంజనీర్‌గా ఎనరోల్ చేసుకొనుటకై ఏ సంవత్సరానికి లైసెన్సుకొరకు ఆ సంవత్సరానికి రు 100/-ల లైసెన్స్ ఫీజు మరియు రు. 600/-ల సెక్యూరిటీ డిపాజిట్‌తో నిర్ణీతఫారాలలో కమిషనర్‌కు దరఖాస్తును అందజేయాలి. ఈ నిర్ణీత దరఖాస్తును పదిమంది నాయకులు నిర్వహించే హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయము నుండి పనిదినము కొరకు లభించవలసి యున్నది.

1) లైసెన్స్‌డ్ సర్వేయరుగా సేవ చేయుటకు లైసెన్సు పొందుటకు కావలసిన యోగ్యత

ఎ) గుర్తింపబడిన యూనివర్సిటీ లేదా సంస్థ నుండి సివిల్ ఇంజనీరింగ్‌లో డిగ్రీ లేదా డిప్లొమా, లేదా ఏ ఇతర సమాన యోగ్యత.

బి) ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీర్స్ (ఇండియా) అసోసియేట్ లేదా లైసెన్స్‌డ్ సర్వేయర్ మెంబర్ లేదా స్ట్రక్చరల్ ఇంజనీర్స్ అసోసియేట్ లేదా లైసెన్స్‌డ్ మెంబర్ లేదా సివిల్ ఇంజనీరింగ్ లైసెన్స్‌డ్ సర్వేయర్ లేదా క్వాంటిటీ సర్వేయర్ అసోసియేట్ లేదా లైసెన్స్‌డ్ మెంబరు.

సి) చదరపుదూరపు సర్వేయింగ్ మరియు లెవెల్లింగ్‌లో కనీసం 3 సంవత్సరాల వాస్తవికత అనుభవము

1) సర్వేయింగ్ మరియు లెవెల్లింగ్

2) బిల్డింగ్, డ్రాయింగ్ మరియు

3) ఎస్టిమేటింగ్ (లోయర్ గ్రేడ్)

అండర్ లైసెన్స్‌డ్ సర్వేయర్ కమిషనర్ నిర్ణయించినట్లు పరీక్ష ఉత్తీర్ణుల వ్యాలి.

2.) లైసెన్స్‌డ్ ఆర్కిటెక్ట్‌గా సేవ చేయుటకు లైసెన్సును పొందుటకు కావలసిన యోగ్యత

ఎ. గవర్నమెంట్ కాలేజ్ ఆఫ్ ఫైన్ ఆర్ట్స్ అండ్ ఆర్కిటెక్చర్ హైదరాబాద్ లేదా ఆంధ్ర ప్రభుత్వంచే గుర్తింపబడిన ఏ సంస్థ నుండినా ఆర్కిటెక్చర్‌లో డిప్లొమా లేదా ఇతర సమాన యోగ్యత.

బి. రాయల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ బ్రిటిష్ ఆర్కిటెక్ట్ (లండన్)లో ఫెలో లేదా అసోసియేట్ మెంబర్ లేదా లైసెన్స్‌డ్ మెంబర్ లేదా ఆర్కిటెక్చరల్ కాంపిటెన్సీలో ఇనకార్పొరేటెడ్ అసోసియేషన్ ఆఫ్ ఆర్కిటెక్ట్స్ అండ్ సర్వేయర్స్ (లండన్)లో సభ్యుడు లేదా ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఆర్కిటెక్ట్స్ (ఇండియా) ఫెలో లేదా అసోసియేట్ లేదా యునైటెడ్ కింగ్‌డమ్ రజిస్టర్డ్ ఆర్కిటెక్ట్ లేదా ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఆర్కిటెక్ట్స్ చే గుర్తింపబడిన ఏ సంస్థ నుండినా సభ్యుడు.

3. ఇంజనీర్‌గా (స్ట్రక్చరల్ డిజైనర్‌తోనూ) వ్యవహరించుటకు లైసెన్సు పొందుటకు యోగ్యత (కంబైన్డుగా వ్యవహరించుట)

ఎ) రాష్ట్రంలో గుర్తింపబడిన యూనివర్సిటీ నుండి సివిల్ ఇంజనీరింగ్‌లో డిగ్రీ లేదా డిప్లొమా లేదా ఏ ఇతర సమానమైన యోగ్యత.

బి) ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీర్స్ (ఇండియా) ఫెలో లేదా అసోసియేట్ మెంబర్ లేదా లైసెన్స్‌డ్ మెంబరు లేదా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీర్స్ (ఇండియా) వారిచే గుర్తింపబడిన ఇన్‌స్టిట్యూషన్ మెంబరు లేదా ఇన్‌స్టిట్యూషన్ ఆఫ్ స్ట్రక్చరల్ ఇంజనీర్స్ (లండన్) మెంబర్ లేదా అసోసియేట్ మెంబరు.

సి. అభ్యర్థి పబ్లిక్ వర్క్స్ డిపార్ట్‌మెంట్‌లో అసిస్టెంట్‌గా కనీసం 3 సంవత్సరాలపాటు కల్గి అనుభవం వల్లవుండాలి లేదా అభ్యర్థి ఇంజనీర్ ఇన్‌స్టిట్యూట్ వద్దనే పనిచేసి సర్టిఫికెట్ 3 సంవత్సరాలపాటు ప్రాక్టికల్ అనుభవము.

4. దరఖాస్తులు దిగువ సంతకం చేసిన వారికి 30-4-1975 లేదీన లేదా అంతకు ముందుగానాని చేరునట్లు పంపాలి.

గమనిక:- కమీషనరు తన నిర్ణయానుసారం లైసెన్సును మంజూరు చేయవచ్చు లేదా తిరస్కరించవచ్చు. లైసెన్సును మంజూరు చేయని పక్షంలో లైసెన్సు ఫీజు మరియు సెక్యూరిటీలు అభ్యర్థికి వాపసు ఇవ్వబడును.

ఎస్. లూథర్
స్పెషల్ ఆఫీసర్

హైదరాబాదు టెలిఫోన్స్

టెలిఫోన్ డైరెక్టరీ - అక్టోబర్

పై డైరెక్టరీలో ఎంట్రీలకు సంబంధించి ఏమైనా తొలగింపులు సవరణలున్నచో చందాదారు పనికొజులలో కార్యాలయపు వేళల్లో 777 నంబరుకు రింగ్ చేయవలసినదిగా కోరడమైనది. పై నంబరుకు కాల్స్ మీటరు చెయబడవు.

డిస్ట్రిక్ట్ మేనేజరు, టెలిఫోన్స్
హైదరాబాదు

27% తక్కువ చెల్లించి
100% మేలైన వస్త్రాలను
ధరించటం ఎలా?

సుస్వాగతం

నేటి ప్రత్యేకతలు

	మార్కెట్ రేటు రు.	క్లియరెన్స్ హౌస్ రేటు రు.
